## క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలి

● ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

కేతేపల్లిలో ఓపెన్ టూ ఆల్ క్రీడాకారులతో మంత్రి జూపల్లి కృష్ణారావు

పాన్‌గల్, జనవరి14 : క్రీడల్లో గెలుపోటములు సర్వసాధారణమేనని, ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలని ఎక్సైజ్, పురవాస్తుశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం మండలంలోని కేతేపల్లి గ్రామంలో మహిళల, పురుషుల ఓపెన్ టూ ఆల్ వాలీబాల్ టోర్నమెంట్ జాతీయస్థాయి క్రీడాపోటీలను మంత్రి జూపల్లి ప్రారంభించారు. అంతకుముందు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈసందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ క్రీడలతోనే శారీరక దారుఢ్యం, మానసిక ఆరోగ్య వికాసానికి దోహదపడుతాయని, తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పగిడాల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రవి, మాజీ ఎంపీపీ వెంకటేశ్‌నాయుడు, సింగిల్ విండో వైస్ చైర్మన్ భాస్కర్‌యాదవ్, పుల్లారావు, రాముయాదవ్ పాల్గొన్నారు.

## అలంపూర్ ఎమ్మెల్యేకు ఘన సన్మానం

అలంపూర్ ఎమ్మెల్యే విజయుడును సన్మానిస్తున్న జెడ్పీవైస్ చైర్మన్, ఎంపీపీ

కొత్తకోట, జనవరి 14 : కొత్తకోట పట్టణంలోని ఎంపీపీ గుంతమౌనిక నివాసంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడును ఆదివారం జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయనతోపాటు సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు ఆకుల శ్రీను, అల్లాబాషా, సింగిల్‌విండో డైరెక్టర్ చాపల భాస్కర్, సంజీవుడు, కృష్ణయ్యగౌడ్, వినోద్, అబ్దుల్లా, అంజి పాల్గొన్నారు.

వడ్డెవాటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

IN THE COURT OF THE JUDGE, FAMILY COURT- CUM - III ADDL DISTRICT JUDGE AT MAHABOOBNAGAR
G.W.O.P. No 14 of 2023
Between:-
Smt. Cheerla Ravindramma ...Petitioner
And
(1) Avula Bala Swamy (2) Smt. Avula Anjamma
(3) To whomsoever it may concerned ...Respondents
TO
NOTICE
TO WHOM SO EVER IT MAY CONCERNED (RESPONDENT)
Take notice that the above GWOP filed by the Petitioner for appoint the petitioner as guardian of the minors namely **(1) Avula Prithvi Raj**, aged 12 years, **(2) Avula Revanth Sagar,** aged 10years, both S/o Avula Balaswamy, both are R/o H.No. 4-1219/B, Marthanda Nagar, Renuka Ellamma Temple, New Hafeezpet, Miyapur, Hyderabad, u/g of Petitioner to alienate the schedule land A and B Properties for the education expenses of minors herein and it is posted on 30-01-2024 for appearance of anybody person interested if any objection, in person or through an Advocate, in case failed to appear before this Hon'ble Court on 30-01-2024 at 10.30 AM, Petition will be decided on merits.
A-SCHEDULE OF PROPERTY
(I) The lands in Sy. No.18 U 2/2 (Old sy.No.18 U2), Sy.No.18 U3/2 (Old Sy.No.18 U3), Sy.No.18 U 1, Sy. No. 18 UU, and 171/1, total admeasuring extent of Ac.1-36 gts. situated at Vanamvaniguda village, Balanagar Mandal, Mahabubnagar District and
(II) The lands in Sy.No. 524 AA/2/1 (Old No. 524 AA/2) an extent of Ac 2-00 gts situated at Thoodukurthy village, Nagarkurnool Mandal, Nagarkurnool Dist., grand total **Ac.3-36 gts.**
B-SCHEDULE OF PROPERTY
(I) The lands in Sy.Nos. 17 A, 17 1/2, 17 LUU2, and 17 UU AA/2 total extent of Ac.2-03 gts situated at Vanamvaniguda village Balanagar Mandal, Mahabubnagar Dist.,
(II) The lands in Sy.No. 524 AA/2/2 (Old Sy.No. 524 AA/2), Sy.No. 62/2, total admeasuring extent of Ac.1-25 gts situated at Thoodukurthy village, Nagarkurnool mandal & Dist., grand total **Ac.3-28 gts.**
"By the order the Hon'ble Court"
Sd/- **Sri P. LAXMA REDDY** Advocate, Mahabubnagar. Cell: 96405 67778

## ప్రతిపల్లెకూ ఆర్టీసీ బస్సు

● ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

కొత్తకోట, జనవరి 14 : ప్రతి గ్రామానికి పల్లె వెలుగు బస్సు నడుపుతామని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తకోట నుంచి వడ్డెవాట మీదుగా చర్లపల్లి గ్రామం వరకు పల్లె వెలుగు బస్సును ప్రారంభించి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో రావుల జితేందర్‌నాథ్‌రెడ్డి, వేముల శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, మిషేక్, యుగేందర్‌గౌడ్, బాలస్వామి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

కొత్తకోట,జనవరి14 : కొత్తకోటకు చెందిన 1వ వార్డు కౌన్సిలర్ కొండారెడ్డి నాయనమ్మ చంద్రమ్మ శనివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్‌లు ఆదివారం పూలమాల వేసి నివాళులర్పించారు. వారి వెంట కౌన్సిలర్ రాములుయాదవ్, అయ్యన్న, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు యాదగిరి యాదవ్, సింగిల్‌విండో డైరెక్టర్ భాస్కర్, యాదయ్యసాగర్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**
★ I, **MOHAMMED BURANODDIN** S/o **ABDUL RAHIM,** R/o: 14-8-120/1, Near Masjid -E-Mustafa, Marlu, Mahabub Nagar – 509001. Changed my name as **MOHAMMED BURHANUDDIN.**
NT-MBNR

**CHANGE OF NAME**
★ I, **MOHAMMED BURAHANODDIN,** S/o **ABDUL RAHIM,** Passport No : **J 2817697,** R/o: 14-8-120/1, Near Masjid -E-Mustafa, Marlu, Mahabub Nagar – 509001. Changed my name as **MOHAMMED BURHANUDDIN.**
NT-MBNR

**CHANGE OF NAME**
★ I, **MOHAMMED SHAHED,** S/o **SYED IQBAL,** Passport No : **U8370029,** R/o: 6-3-43/6/2, Near Menaka Talkies, Habeeb Nagar, Mahabubnagar - 509 001, Changed my name as **SYED SHAHED.**
NT-MBNR

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**PLOT FOR SALE**
★శ్రీరామ కాలనీ, క్రిష్టియన్‌పల్లిలో 244 గజాల E/P, 33 ఫీట్ల రోడ్డు ఉన్న 1 ప్లాటు మరియు ఆదర్శనగర్ కాలనీ, క్రిష్టియన్‌పల్లిలో 200 గజాల W/P, 2 ప్లాట్లు 30 ఫీట్ల రోడ్డుకు కలవు సంప్ర॥
**9010200425, 9490054541**
NT- MBNR
★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT- 320376

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

# ఉత్సాహంగా భోగి సంబురాలు

● భోగి మంటలతో సందడి చేసిన చిన్నాపెద్ద
● లోగిళ్లలో రంగురంగుల ముగ్గులు
● నువ్వులరొట్టెలు, కలగూరలు, పిండివంటలు
● యూత్ సంఘాల ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు

వనపర్తి టౌన్, జనవరి 14 : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని భోగి పండుగను జిల్లా ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. జంగిడిపురం, వెంగల్‌రావు కాలనీ, గాంధీచౌక్, పాతబజార్ తదితర కాలనీల్లో భోగి మంటలు వేశారు. వేకువజాము నుంచే మహిళలు తమ వాకిళ్లను శుభ్రపర్చుకొని రంగురంగుల ముగ్గులు వేశారు. సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియజేస్తూ పతంగులు, ముగ్గులు వేసి పండుగను నిర్వహించుకున్నారు. ప్రతి ఇంటా నువ్వులతో జొన్నరొట్టెలు చేసుకొని ఆరగించారు.

### వనపర్తి మండలంలో..

వనపర్తి, జనవరి 14 : వనపర్తి పట్టణం, మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం భోగి పండుగ పురస్కరించుకొని ఆయా గ్రామాల్లో తెల్లవారుజామున భోగి మంటల వేశారు. పట్టణంలోని పాత మార్కెట్ ఆవరణలో బాలాజీ సెలబ్రేషన్ టీం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భోగి మంటలు వేశారు.

### కొత్తకోట మండలంలో..

కొత్తకోట, జనవరి 14 : సంక్రాంతి సంబురాలను పట్టణంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించుకొన్నారు. ముందుగా గ్రామంలో భోగి మంటలు వేశారు. అలాగే మహిళలు ఇండ్ల ఎదుట ముగ్గులను వేసి గొబ్బెమ్మలను పెట్టారు. మండలంలోని రామకృష్ణాపురంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. మొదటి బహుమతి చందనకు, రెండో బహుమతి స్వాతి, మూడో బహుమతి గాయత్రి, నాలుగో బహుమతి గాయత్రీకి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లత, జయరాములు, వెంకటయ్య, నర్సింహ, చంద్రమౌళి, కృష్ణయ్య, నర్సింహ, చాంద్‌పాషా, మహేశ్, రామకృష్ణ పాల్గొన్నారు.

### అమరచింతలో ఆటల పోటీలు

అమరచింత, జనవరి 14 : సంక్రాంతి పండుగ సందర్భంగా మూడురోజులపాటు విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని జెడ్పీ పాఠశాల ఆవరణలో యువతీ, యువకులకు ఆటల పోటీలను నిర్వహిస్తున్నామని ఎస్ ఎఫ్ఐ విద్యార్థి సంఘం, డీవైఎఫ్ఐ యువజన సంఘాల నాయకులు రాఘవ, వెంకటేశ్ తెలిపారు. ఆదివారం వారు పాఠశాల ఆవరణలో ఆయా సంఘాల జెండాలను ఆవిష్కరించి కబడ్డీ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. వాలీబాల్, ఖోఖోతోపాటు పాటల పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి కలిగిన యువత తమ పేర్లను స్థానికంగా ఉన్న విద్యార్థి, యువజన సంఘాల నాయకులకు తెలియజేయాలన్నారు.

### మల్దకల్ మండలంలో..

మల్దకల్, జనవరి 14 : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆదివారం మండలకేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో పిల్లలు, పెద్దలు భోగి పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు తెల్లవారు జామునే ఇళ్ల ముందు ముగ్గులు వేశారు. వేసిన ముగ్గులకు రంగులు అద్ది అందంగా తీర్చి దిద్దారు. ముగ్గుల మధ్యలో పేడతో తయారు చేసిన గొబ్బెమ్మలు పెట్టి మహిళలు, చిన్నారులు పూలు చల్లి, ప్రత్యేక పూజలు చేశారు. భోగి పండుగ సందర్భంగా ప్రతి ఇంట్లో నువ్వుల రొట్టెలను, పులుగంను వండి భోజనాలు చేశారు.

### గద్వాల మండలంలో..

గద్వాల, జనవరి 14 : జిల్లా లో సంక్రాంతి సంబురం మొదలైంది.ఆదివారం భోగి పండుగ కావడంతో భోగి మంటలు వేసుకోవడంతో గ్రామాలతో పాటు పట్టణంలో పండుగ శోభ సంతరించుకున్నది. మహిళలు ఉదయాన్నే లేచి ఇల్లు శుభ్రపర్చుకొని ఇంటి ఎదుట రంగు రంగుల ముగ్గులువేశారు. ఏ విధిలో చూసినా రంగవల్లులతో నిండి భోగిని ప్రజలు భోగ భాగ్యాలతో నిర్వహించుకున్నారు

### ఉండవెల్లి మండలంలో..

ఉండవెల్లి, జనవరి 14: మండలంలోని తక్కశిల, ప్రాగటూర్, మారమునగాల, శేరుపల్లి, కంచుపాడు, చిన్న ఆముదాలపాడు, ఉండవెల్లి, బైరాపురం, బస్వాపురం, బొంకూర్, పుల్లూరు, కలుగొట్ల, మెన్నిపాడు, ఇటిక్యాలపాడులో భోగి పండుగను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. లోగిళ్లను రంగురంగుల ముగ్గులతో ఆలకరించుకొని తెల్లవారుజాము నుంచి భోగి మంటలు వేసుకుని సందడి చేశారు. నువ్వుల రొట్టెలు, కలగూరలతో చేసిన వంట, పులగంతో భోజనం చేశారు.

### అయిజ మండలంలో..

అయిజ, జనవరి 14: మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం భోగి సంబురాలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున నిద్రలేచి తలంటు స్నానాలు చేసి ఇంటి ముందు ముగ్గులతోపాటు గొబ్బెమ్మలు భక్తిశ్రద్ధలతో పూజించారు. పిల్లాపాపలతో పిండి వంటలు వండుకున్నారు.

### గట్టు మండలంలో ఘనంగా..

గట్టు, జనవరి 14 : మండలకేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో సంక్రాంతి సంబురాల్లో భాగంగా భోగి పండుగను ప్రజలు ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలు తమ ఇళ్ల ముంగిట అందమైన ముగ్గులను వేసి వాటి మధ్య గొబ్బెమ్మలను పెట్టారు. పండుగ సందర్భంగా ఆలయాల్లో పూజలు చేశారు. నువ్వుల సజ్జ రొట్టెలు, కలకూరగాయాలతో వండిన వంటకాన్ని ఆరగించారు.

### ధరూర్ మండలంలో..

ధరూరు, జనవరి 14 : భోగి పండుగ వేడుకలను మండలంలోని ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. మహిళలు తమ ఇంటి ముంగిట రంగు రంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టి ప్రత్యేక పూజలు చేశారు.

### అలరించిన ముగ్గుల పోటీలు

గోపాల్‌పేట, జనవరి 14 : సంక్రాంతి పండుగ సందర్భంగా మండలకేంద్రంలోని కోండరామస్వామి ఆలయ ఆవరణలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మండల కేంద్రానికి చెందిన 39జంటల చొప్పున మహిళలు పాల్గొని ముగ్గులు వేశారు. మొదటి బహుమతి అరుణశ్రీ, శ్రీలతలకు రూ. 3వేలు, రెండో బహుమతి చంద్రకళ, శిరీషకు రూ. 2 వేలు, మూడో బహుమతి మానస, హరితలకు రూ. 1,000 నగదు అందజేయగా, కన్సూలేషన్ కింద పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ నోట్ బుక్, పెన్నులు సర్పంచ్ శ్రీనివాసులు, ప్రకాశ్‌శెట్టి అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, కాశీనాథ్ పాల్గొన్నారు.

### ఆత్మకూరు మండలంలో..

ఆత్మకూరు, జనవరి 14 : భోగి పండుగ సందర్భంగా ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల్లో, మున్సిపాలిటీల్లోని వివిధ కాలనీల్లో భోగి మంటలను వేసుకున్నారు. తెల్లవారుజామున మహిళలు ముగ్గులు వేసి నేలతల్లిని శోభితం చేశారు. ముగ్గుల్లో గొబ్బెలను పెట్టి పూజలు చేశారు. ప్రతి ఇంట్లో సజ్జ పిండితో చేసిన నూగుల రొట్టెలు, పిండి వంటకాలతో విందును ఆరగించారు.

### పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్, జనవరి14 : మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు ఆదివారం భోగి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు వేకువజామున లేచి ఇంటి ముంగిళ్లలో రకరకాల ముగ్గులు వేశారు. అనంతరం నువ్వులతో తయారు చేసిన రొట్టెలను ఆరగించారు. అదేవిధంగా మండలకేంద్రంతోపాటు కేతేపల్లి, దావత్కాన్‌పల్లి, జమ్మాపూర్, రేమద్దుల, తెల్లరాళ్లపల్లి తదితర గ్రామాల్లో వివిధ క్రీడాపోటీలను నిర్వహించారు.

### ఘనంగా భోగి వేడుకలు

అయిజ రూరల్, జనవరి14: మండలంలోని సంకాపురం, ఈడిగోనిపల్లి, వేణిసోంపురం, కేశవరం, చిన్నతాండ్రపాడు, బింగిదొడ్డి, ఎక్లాస్‌పురం, దేవబండ, వెంకటాపురం, యాపదిన్నె తదితర గ్రామాల్లో ఆదివారం భోగి వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. వేకువజామున మహిళలు తలంటు స్నానమాచరించి ఇంటిని శుభ్రం చేసి లోగిళ్ల ముంగిట ముగ్గులను వేసి అలంకరించారు. హరిదాసులకు నవధాన్యాలను ధానం చేశారు. అనంతరం ఒకరికొకరూ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

వనపర్తి జిల్లాకేంద్రంలో భోగి మంటలు

ఆత్మకూర్‌లో ముగ్గు వేస్తున్న యువతి

అయిజలోఇ ంటిముందు ముగ్గు వేస్తున్న యువతి

మల్దకల్‌లో ముగ్గు వేస్తున్న మహిళలు, చిన్నారులు

## ముగ్గుల పోటీలను తిలకించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

పెబ్బేరు, జనవరి 14 : ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదివారం పెబ్బేరులో జరిగిన ముగ్గుల పోటీలను తిలకించారు. స్థానిక మాజీ సర్పంచ్ అక్కి సుశీల మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ఈ పోటీల్లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

ముగ్గులనుతి లకిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తిలోని వెంగల్‌రావు కాలనీలో భోగి మంటలు

ఆత్మకూర్‌లో భోగిమంటలు వేసుకుంటున్న కుటుంబీకులు

గద్వాలలో భోగి మంటతో మహిళలు,చి న్నారులు

పుల్లూరులో భోగి మంటలు

అలంపూర్‌లో ముగ్గు వేస్తున్న మహిళ

గోపాల్‌పేటకో దండరామస్వామి ఆలయ ఆవరణలో ముగ్గులు వేస్తున్న మహిళలు

కొత్తకోట: ముగ్గుల పోటీలవిజే తలకుబ హుమతిఅం దజేస్తున్ననీ ఐటీయూ నాయకులు

# కమనీయం..గో దాదేవి కల్యాణం

గద్వాలటౌన్, జనవరి 14 : వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య... భాజభజంత్రీల చప్పులతో.. భక్తుల శ్రీనారాయణ స్మరణల మధ్య గోదాదేవిరంగనాథస్వామి కల్యాణోత్సవం కమనీయంగా నిర్వహించారు.. ధనుర్మాస మకర సంక్రాంతిని పురస్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రం పెద్ద అగ్రహారంలోని అహోబిలమఠం లక్ష్మీనృసింహస్వామి, బుర్ధాపేటలోని రంగనాథస్వామి , సంతానవేణుగోపాల స్వామి ఆలయాల్లో గోదాదేవి కల్యాణోత్సవం కనులపండువగా నిర్వహించారు. అనంతరం ఆయా ఆలయాల ప్రాంగణాల్లో ప్రత్యేకరథంపై స్వామివారు, అమ్మవారిని ఊరేగించారు.

### సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో..

ధనుర్మాసాన్ని పురస్కరించుకుని గోదాదేవి రంగనాథ స్వామి కల్యాణోత్సవాన్ని జిల్లాకేంద్రంలో వైష్ణవాలయాల్లో అత్యంత వైభవంగా ఆలయ నిర్వాహకులు నిర్వహించారు. జిల్లాకేంద్రంలోని భీంనగర్‌లోని సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో ఆదివారం గోదారంగనాథ స్వామి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ముందుగా పుణ్యాహవాచకం, విశ్వక్సేనారాధన, మంగళాష్టకాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

అమ్మవారి మాంగళ్యాన్ని భక్తులకుచూ పుతున్నఅర్చకుడు

### అహోబిల మఠంలో..

పెద్ద అగ్రహారంలోని అహోబిలమఠం లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో గోదారంగనాథ స్వామి కల్యాణోత్సం వైభవంగా నిర్వహించారు. అంతకుముందు స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాజస హోమాన్ని చేశారు. కార్యక్రమాలను పండితులు శ్రీవత్స, అరవింద్, జయంత్ శాస్త్రోక్తంగా నిర్వహించారు.

### రంగనాథస్వామి ఆలయంలో..

బుర్ధాపేటలోని రంగనాథస్వామి ఆలయంలో గోదారంగనాథ స్వామి వారి కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ముందుగా పుణ్యాహవాచకం, కంకణధారణ కార్యక్రమాలను నిర్వహించారు. విశేష పూజలతో పాటు స్వామివారికి నైవేద్యం సమర్పించారు.

### బీచుపల్లి క్షేత్రంలో...

ఇటిక్యాల, జనవరి 14: ధనుర్మాస మహోత్సవాల్లో చివరిరోజును పురస్కరించుకొని బీచుపల్లి క్షేత్రంలోని కోదండ రామాలయంలో అధ్యయనోత్సవాల్లో భాగంగా ఆదివారం గోదారంగనాథ స్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. మహోత్సవ కార్యక్రమాన్ని వల్లూరు నాగేశ్వరరెడ్డి జ్ఞాపకార్థం అతని మనవళ్లు, మనవరాండ్లు జరిపించారని అర్చకులు, ఆలయ మేనేజర్ సురేందర్‌రాజు తెలిపారు. కల్యాణోత్సవం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

గోదార ంగనాథ కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

బీచుపల్లిక్షేత్రంలో కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

## ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

అలంపూర్, జనవరి 14: వివేకానంద యూత్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం తుంగభద్రా నది పుష్కరఘాట్లో సంక్రాంతి పర్వదినం సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వంద మంది మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేశారు. ప్రతిభకనబర్చిన వారికి యూత్ తరపున ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

## ఇంటింటికీ అయోధ్య అక్షింతలు

పెబ్బేరు, జనవరి 14 : పెబ్బేరు పట్టణంలోని ప్రతి ఇంటికీ అయోధ్య అక్షింతలు అందజేయనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ చెప్పారు. ఆదివారం అంబేద్కర్‌నగర్‌లోని కర్రెమ్మ గుడిలో ప్రత్యేక పూజల అనంతరం ఆమె అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నెల 22న అయోధ్య రామాలయ ప్రారంభోత్సవాన్ని అందరూ తమ ఇండ్ల వద్దే ఘనంగా నిర్వహించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అయోధ్య రామాలయ నిర్మాణ తీర్థ ట్రస్ట్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### పామాపురంలో..

కొత్తకోట, జనవరి 14 : మండలంలోని పామాపురంలో ఆదివారం అయోధ్య అక్షింతలను ఊరేగించారు. ఆంజనేయస్వామి ఆలయంలో అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి భజన, భక్తి గీతాలు అలపిస్తూ ఊరేగింపు చేపట్టారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి అక్షింతలు, కరపత్రాలు, జెండాను పంపిణీ చేశారు.

## క్రీడలతో మానసికోల్లాసం

అయిజ, జనవరి14: యువతకు క్రీడలు మానసికోల్లాసాన్ని పెంపొందిస్తాయని ఎంఈవో నర్సింహులు పేర్కొన్నారు. పట్టణంలోని తిక్క వీరేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఐపీఎల్-8 టోర్నీలో భాగంగా క్రికెట్ క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు.